

# మనం

చిత్తూరు | తిరుపతి

మంగళవారం 17, జూన్ 2025

4 పేజీలు




## ప్రతి అర్జీని బాధ్యతగా పరిష్కరించాలి

**ఈరోజు నిర్వహించిన పిజిఆర్ ఎస్ కార్యక్రమం నందు వచ్చిన అర్జీలు 254**

**ఇంచార్జ జిల్లా కలెక్టర్ జి విద్యాధరి**



చిత్తూరు, జూన్ 16: పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని ఇంచార్జ జిల్లా కలెక్టర్ జి విద్యాధరివివిద శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరములో గ్రీవెన్స్ హాల్ నందు (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి 254 అర్జీలను స్వీకరించారు జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ జి విద్యాధరి, తో పాటు ప్రజల నుంచి అర్జీ స్వీకరించే కార్యక్రమంలో డి ఆర్ వో మోహన్ కుమార్, ఆర్డీవో శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ అనుపమ,వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టరమాట్లాడుతూ.. పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి అధికారులు వాటిని పరిష్కరించే విధంగా పని చేయాలని, ప్రతీ అర్జీకి అర్థవంతమైన సమాదానం ఇస్తూ పరిష్కరించాలని ప్రతీ అర్జీని ఆడిటింగ్ చేయడం జరుగుతుందని,ప్రజల నుండి అందే ప్రతి అర్జీని త్వరితగతిన పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్థవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు.

మొత్తం: 254 ఇందులో శాఖల వారీగా అర్జీల వివరాలు :రెవెన్యూ మరియు సర్వే శాఖ 187, పోలీస్ 13, పంచాయతీరాజ్ శాఖ 1, డి ఆర్ డి ఏ 29, రూరల్ వాటర్ సప్లై 1, డిస్టిక్ రిజిస్టర్ 1, డీ ఎస్ ఓ 3, సిరికల్చర్ 1, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ 3, డీఈవో 8, హార్టికల్చర్ 2, డిసిసి బ్యాంక్ 1, ఇరిగేషన్ 1, ఏపీఐఐసీ 1, హౌసింగ్ 1, ఎంపీడీవో చిత్తూరు 1, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు వినతలను జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్, డిఆర్ఓ ,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు చిత్తూరు ఆర్డీవో లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి సేవలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్



తిరుచానూరు, జూన్ 16 (మనం న్యూస్) తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ సోమవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ముందుగా ఆలయం వద్ద చేరుకున్న కేంద్ర మంత్రికి ఘన స్వాగతం లభించింది. వారిని రాష్ట్ర మంత్రి అనగాని సత్య ప్రసాద్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, టిటిడి బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి, టీటీడీ జేఈఓ వీరబ్రహ్మం ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. కేంద్రమంత్రి శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న తర్వాత వేద ఆశీర్వాద మండపంలో అర్చకులు వేద ఆశీర్వచనం చేయగా అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం వెలుపల విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీఈవో హరేంద్రనాథ్, ఏ.ఈ.ఓ దేవరాజులు, సూపరిండెండెంట్ రమేష్, డి.ఎస్పి ప్రసాద్, ఎస్సైలు సాయినాథ చౌదరి, జగన్నాథం రెడ్డి, ఆలయ సీనియర్ అర్చకులు శ్రీనివాసాచార్యులు, అర్చకులు బాబు స్వామి ఇన్స్పెక్టర్లు సుబ్బారాయుడు, చలపతి, సుభాస్కర్ నాయుడు ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడులు తీరు ఇదేన? పుస్తకాలు పంపిణీలో ఉపాధ్యాయుల జాప్యం: తల్లిదండ్రులను వేధిస్తున్న విద్యార్థులు



పూతలపట్టు జూన్16 (మనం న్యూస్): విద్యార్థులకు పుస్తకాలు పంపిణీలో మండల విద్యాశాఖ అధికారి ప్రధానోపాధ్యాయులు జాప్యం చేస్తున్నారు దీంతో విద్యార్థులు తల్లిదండ్రులను వేధిస్తున్నారు ఈనెల 12వ తేదీన నుంచి స్కూల్లో తీర్చుకున్న సంఘటన తెలిసిందే అయితే పది రోజుల క్రితం మనం న్యూస్ విద్యాశాఖ అధికారిని వాసుదేవన్ సంప్రదించగా 11వ తేదీ నుంచి విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చిన పుస్తకాలు నోటు పుస్తకం బూట్లు బ్యాగులో పంపిణీ చేస్తామని చెప్పడం జరిగింది అయితే ఇప్పటివరకు మండలంలోని కొన్ని పాఠశాల విద్యార్థులకు మాత్రమే నోటు పుస్తకాలు మాత్రమే పంపిణీ చేశారు స్కూల్ యూనిఫామ్ వస్తూ ఉన్నదని అంటూ సమాధానం చెప్పారు అయితే బడులు తెరుచుకొని ఐదు రోజులు కావస్తున్న ఇంతవరకు విద్యార్థులకు సంబంధించినటువంటి తిట్లుపంపిణీ చేయలేదు విద్యార్థులను వారి క్లాస్ టీచర్లు ప్రభుత్వం ఇచ్చిన నోట పుస్తకాలు తీసుకొని కొట్టబట్టలు వేసుకుని రమ్మన్నటున్నారు అడగడంతో విద్యార్థులు వారి ఇండ్ల వద్దకు వచ్చి తల్లిదండ్రులను వేధిస్తూ మాకు బ్యాగులు అంగట్లోతీసి అంటూ తీసి ఇవ్వండి అంటూ వేధించడం జరుగుతోంది ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన కిట్లు ఏమైంది అసలు ఉందా లేదా అంటూ అర్థం కాని పరిస్థితిలో ఉంది ప్రభుత్వం ఇచ్చిన ఇట్లు విద్యార్థులకు ఎందుకు పంపిణీ చేయడం లేదు విద్యాశాఖ ఎందుకు ఆలస్యంచేస్తూ ఉన్నది ఒకవేళ అంగటిలో నోటు పుస్తకాలు కొని ఇస్తే ప్రభుత్వం ఇచ్చే నోటు పుస్తకాలను విద్యార్థులు ఏం చేయాలి? ఉద్యోగం చేసే పిల్లలు ప్రైవేట్ స్కూలు నందు చదువుతున్న విషయం తెలిసిందే అధికంగా పేద విద్యార్థులు మాత్రమే ప్రభుత్వ బడిలో చదువుకుంటున్నారు కూలి చేసిన డబ్బులతో విద్యార్థులకు డబ్బులు పెట్టి అంగట్లో కొనిచ్చే పరిస్థితులు లేదు ప్రభుత్వ బడిలో చేర్పించండి అన్ని వసతులు కల్పిస్తామంటూ ఉన్నారు. ఇది ప్రభుత్వ బడులుతీరు ఇదేనా ఆలస్యాన్ని కారణము ఏమిటి? విద్యాశాఖ ఉపాధ్యాయుల తెలియని పరిస్థితిగా మారుతుంది ఇప్పటికైనా విద్యార్థులకు వచ్చిన కిట్లను అందిస్తే బాగుంటుందని పిల్లలు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## మా బడి మాకు కావాలి



**ఆలత్తూరు గ్రామ పాఠశాల కొనసాగింపునకు గ్రామ ప్రజల డిమాండ్**

బి ఎన్ కండ్రిక జూన్ 16, మనం న్యూస్: ఆలత్తూరు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల కొనసాగింపునకు గ్రామ ప్రజలు బలమైన డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల పాఠశాల విలీనంపై వచ్చిన సూచనల నేపథ్యంలో, గ్రామస్థులు పెద్ద ఎత్తున ఒక్కటై ఉద్యమ రూపంలో శాంతియుతంగా నిరసన తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు కలిసి పాఠశాల ఎదుట మద్దతుగా ప్లకార్డులు పట్టుకుని "పాఠశాల మా హక్కు %-% విద్య మా భవిష్యత్", "%వీూఖూ% ఆలత్తూరు పాఠశాలను కొనసాగించండి", "గ్రామ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం పాఠశాల అవసరం" వంటి నినాదాలతో తమ భావాలను వెల్లడించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఈ పాఠశాల మూసివేస్తే లేదా ఇతర గ్రామాలతో విలీనం చేస్తే, ఇక్కడి చిన్నారులు 7 కిలోమీటర్లకు పైగా దూరం ప్రయాణించాల్సి ఉంటుంది. ఇది విద్యలో ఉపసంహారణకు దారి తీసే ప్రమాదం ఉంది. ప్రభుత్వం మా విన్నపాన్ని పరిగణనలోకి తీసుకొని, ఆలత్తూరు %వీూఖూ% పాఠశాలను యథాతథంగా కొనసాగించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మరియు గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈనెల 22వ తేదీన తిరుపతి బీసీ గర్జనకు బీసీలుతరలిరండి

**బీసీల సమస్యలను పరిష్కరిస్తాం**

**డాక్టర్ అంబేద్కర్ పూల ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీసీ గర్జన**

**కన్వీనర్ బిసి ఆత్మగౌరవ కె. ఆల్ మెన్ రాజ్ భరోసా**



బంగారు పాల్యం జూన్ 16 మనం న్యూస్. ఈనెల 22.వ తేదీన తిరుపతి జిల్లా జరుగు బీసీ గర్జనకు. చిత్తూరు. జిల్లా. అన్నమయ్య జిల్లా. నెల్లూరు జిల్లా. తిరుపతి జిల్లా నుండి బీసీ నాయకులు భారీగా తరలిరావాలని బంగారుపాలెం మండలం లో బంగారు పాలెం లో సోమవారం మండలంలోని మీడియా మిత్రుల సమావేశంలో బీసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈనెల 22వ తేదీ జరుగు బీసీ గర్జనకు బీసీలంతా ఐకమత్యంగా ఉండి వారి సమస్యలను పరిష్కార కోసం బీసీ గర్జన సమావేశం ఏర్పాటు చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం అంబేద్కర్ పూల ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీసీ ఆత్మగౌరవం భరోసా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తిరుపతి ఇందిరా మైదానంలో బీసీగా గర్జన సభను ఏర్పాటు చేసినట్లు 22. వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు.బీసీ నాయకులు తెలిపారు బీసీ అంటే కులము కాదు. బీసీ అంటే ఒక్కటే వర్గం. జనం మనం. బలం మనం. బీసీలు ఎస్సీలు ఎస్సీలు దేశవ్యాప్తంగా ఉంటే వర్గం కాదు. రాష్ట్రంలో బీసీమంత్రులు. బీసీ ఎమ్మెల్యేలు. బీసీ నాయకులు. సామాజిక ఉద్యమ నాయకులను. సన్మానించడం నిర్వహిస్తారు. బీసీల కోసం రాష్ట్ర ప్రభుత్వం. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలు చేపట్టాలని అన్నారు. ఏపీ ఫౌండేషన్ కలిసి ఆంధ్రప్రదేశ్లో బీసీ సంక్షేమ సంఘం మీ ముందుకు రావడం జరిగింది అని అన్నారు. ఇంకా ఎంతకాలం? ప్రజాస్వామ్యం ప్రభుత్వంలో ప్రజలే అంతము నిర్ణయతలు ప్రభుత్వానికి నడపడం అంటే శాసన. కార్యనిర్వాహకులు. న్యాయం. రక్షణ. వ్యవస్థలైనప్పుడు. నేడు అదే శాసన కార్య నిర్వాహక. న్యాయ.రక్షణ. వ్యవస్థలో ఎస్సీ.ఎస్టీ.బీసీ మైనార్టీ. తమ బాధితులను నిరసనప్పుడు రాజ్యాంగం అయిన హక్కులు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం అంబేద్కర్ పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిరుపతి ఇందిరా మైదానంలో జరుగు బిసి ఆత్మగౌరవ భావన బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలు పాల్గొని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఫౌండేషన్ చైర్మన్ మాజీ మంత్రి శ్రీ పరస రత్నం ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం కోనేటర్ ఆలయం ఆలెన్ రాజు తిరుపతి జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు కొల్లూరు నాగరాజ్ గౌడ్. చిత్తూరు జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు బుస నాగరాజా గౌడు. గీత కార్పొరేషన్ డైరెక్టర్ కలిసేది నిర్దాసుల గౌడు ఎస్సీ సెల్ అధ్యక్షులు స్వామి దాసు. బీసీ నాయకులు మురళి ఉమా శాంతి బిసి.నాయకులు బుస నాగరాజు గౌడు. నిర్దాక్ష గౌడు. మురళి గౌడు.

## తిరుపతి జిల్లా సమాచార ప్రజా సంబంధాల అధికారిగా గురుస్వామి శెట్టి



తిరుపతి,జూన్ 16,మనం న్యూస్: తిరుపతి జిల్లా సమాచార ప్రజా సంబంధాల అధికారిగా పి. గురుస్వామి శెట్టి సోమవారం తిరుపతిలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆంధ్రప్రదేశ్ లో జరిగిన సాధారణ బదిలీల ప్రక్రియలో భాగంగా అనంతపురం జిల్లాలో పనిచేస్తున్న పి. గురుస్వామి శెట్టి తిరుపతికి బదిలీపై వచ్చారు అయ్యారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం తిరుపతి జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## ప్రజా సంబంధాల అధికారిగా రమేష్ బాబు



తిరుపతి,జూన్ 16,మనం న్యూస్: తిరుపతి జిల్లా ప్రజా సంబంధాల అధికారిగా పి.రమేష్ బాబు సోమవారం తిరుపతిలో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ లో జరిగిన సాధారణ బదిలీల ప్రక్రియలో భాగంగా అనంతపురం జిల్లాలో పనిచేస్తున్న పి.రమేష్ బాబు తిరుపతికి బదిలీపైన వచ్చారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం తిరుపతి జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## యోగాతో అందరికీ సంపూర్ణ ఆరోగ్యం



తిరుపతి,జూన్ 16,మనం న్యూస్:ఎస్ వి వైద్య కళాశాల లో డాక్టర్. ఇందిరా బాయ్ ఆడిటోరియం నందు యోగా ఆంధ్ర ప్రదేశ్ లో భాగంగా డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం, పిలుపుమేరకు ఎస్ వి వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపల్ డాక్టర్ జి.రవి ప్రభు ఆధ్వర్యంలో వైద్యులు, వైద్య విద్యార్థులు, వైద్య సిబ్బంది, నర్సింగ్ కళాశాల విద్యార్థులు, ఈ యోగా ఆంధ్ర కార్యక్రమంలో విరివిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ జి రవి ప్రభు మాట్లాడుతూ యోగా అనేది ప్రతి మానవుడు , సంపూర్ణ ఆరోగ్యం సూత్రాలు పాటించాలంటే యోగను ప్రతిరోజు దినచర్యగా చేసుకుంటూ ఉండాలి. అప్పుడే సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించగలరని యోగా కార్యక్రమంలో పాల్గొన్న వైద్య విద్యార్థులకు, పలు సూచనలు, ప్రతిజ్ఞ చేయించారు. ఈ యోగాంధ్ర కార్యక్రమానికి యోగా ట్రైనర్ గా వచ్చిన కిరణ్ కుమార్ యోగా ఆసనాలలో ఎన్నో డిప్లమాలు, డిగ్రీ చదువుల్లో,మెల్కులన్నీ తెలుసుకున్న ఒక గొప్ప యోగా ట్రైనర్, ద్వారా వైద్య విద్యార్థులకు నర్సింగ్ విద్యార్థులకు, మరియు వైద్య సిబ్బందికి గత నెల నుండి యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. ఎస్ వి వైద్య కళాశాలలో యోగా ఆంధ్ర ప్రదేశ్ లో భాగంగా వైద్య విద్యార్థుల చేత, వైద్య సిబ్బంది మరియు నర్సింగ్ విద్యార్థులు చేత యోగాసనాలు చేయించారు.ఈ యోగా కార్యక్రమాలు ఇకమీదట ప్రతిరోజు కొనసాగుతుందని, ఈ సందర్భంగా ఎస్ వి వైద్య కళాశాల యోగా కోఆర్డినేటర్ డాక్టర్ కె రోజారమణి ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమానికి రుయా ఆసుపత్రి సుపారీటెండెంట్ డాక్టర్ జె రాధా, ఎస్వీ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఎస్ ఎన్ మూర్తి, డాక్టర్ కే రోజారమణి, డాక్టర్ రవీంద్ర, రుయా ఆస్పత్రి డిప్యూటీ సి ఎస్ ఆర్ ఎం. ఓ., రుయా ఆసుపత్రి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కనక నరసారెడ్డి, నర్సింగ్ కళాశాల సిబ్బంది, విద్యార్థులు, మరియు ఎస్ వి. కళాశాల పిఆర్ఓ వీరకిరణ్.

## అతివేగంతో స్కూల్ బస్సులను నడపొద్దు



**సీఐ మురళి**

సత్యవేడు, జూన్ 16,మనం న్యూస్: అతివేగంతో స్కూల్ బస్సులను నడపొద్దు అని సత్యవేడు సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి నాయుడు ఆదేశించారు.వేసవి సెలవులు అనంతరం స్కూల్ పునః ప్రారంభమైన నేపథంలో సోమవారం పట్టణంలోని వారపు సంత సమీపంలో రామస్వామితో కలిసి పలు స్కూలుకు సంబంధించిన బస్సుల కండిషన్,సీట్లను పరిశీలించి సంబంధిత యాజమాన్యానికి,డ్రైవర్లకు పలు సూచనలు ఇచ్చారు.పిల్లలను సురక్షితంగా వారి ఇంటి వద్ద నుంచి స్కూల్ వద్దకు చేర్చడం,తిరిగి ఇంటికి తీసుకెళ్లడంలో డ్రైవర్లదే బాధ్యత అన్నారు.స్కూల్ బస్సుల్లో పిల్లలను సీట్ల పరిమితికిమించిఅనుమతించకూడదన్నారు.స్కూల్ బస్సులు నడిచే మార్గాల్లో ముందు పోయే వాహనాలను గమనించి డ్రైవర్లు డ్రైవింగ్ చేయాలన్నారు.స్కూల్ బస్సులు తీసేముందు స్టీరింగ్, బ్రేక్ కండిషన్ సరి చూసుకోవాలని ఆయన డ్రైవర్లను కోరారు.ఎస్ఐ రామస్వామి మాట్లాడుతూ సురక్షితమైన డ్రైవర్లనే స్కూల్ బస్సు నడపడానికి సంబంధిత యాజమాన్యాలునియమించుకోవాలన్నారు. తద్వారా పిల్లలు స్కూల్ వద్దకు చేర్చడం,తిరిగి ఇంటి వద్దకు తీసుకెళ్లడంలో జాగ్రత్త తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో శ్రీ విద్యా హైస్కూల్ కరస్పాండెంట్ నాగయ్య,దాసుడిగ్రీ కళాశాల కరస్పాండెంట్ పరంధాం, సన్రైజర్స్ హైస్కూల్ కరస్పాండెంట్ సతీష్,మాస్టర్ స్కూల్ అధినేతలు చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి పలువురు డ్రైవర్లు పాల్గొన్నారు.

## స్టాప్ డయేరియా, హ్యాండ్ వాష్ పై ప్రజలకు అవగాహన



నిమ్మనపల్లి, జూన్,16, మనం న్యూస్: నిమ్మనపల్లి పి. హెచ్. సి. పరిధిలోని కొమ్మి రెడ్డి గారి పల్లి గ్రామం లో నిర్వహిస్తున్న 104సేవల కార్యక్రమం లో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి ఆదేశాల మేరకు స్థానిక పి. హెచ్. సి. సిబ్బంది ఆధ్వర్యంలో ప్రజలకు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మరియు సి. హెచ్. ఓ ఇంద్రాణి అతిసారా (డైయేరియా )చేతుల శుభ్రత ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహమ్మద్ రఫీ మాట్లాడుచు అతిసారా వ్యాధి ని నియంత్రణ చేయాలంటే త్రాగు నీరు కాచి చల్లార్చి త్రాగాలని, రోడ్డు పైన అమ్మే పానీయాలు, ఐసు కల్పిన జ్యూస్ త్రాగరాదనీ అన్నారు. వీటివల్ల అతిసారా, టైఫాయిడ్, గొంతునొప్పి, దగ్గు, ఊపిరి తిత్తుల కు ఇన్ఫెక్షన్, వైరల్ జ్వరాలు వంటివి వస్తా యని అన్నారు. చేతుల శుభ్రత లోని ఆరు దశలను తల్లులకు చేసి చూపించారు. మల విసర్జన తరువాత, భోజనానికి ముందు, వంట చేయడానికి ముందు, శిశువులకు ఫీడింగ్ ఇచ్చే ముందు, వారికి మలం కడిగిన తరువాత, ఆవులు, గొర్రెలు దగ్గర పెడ, గంజరం వంటివి శుభ్రం చేసిన తరువాత తప్పనిసరిగా చేతులు సబ్బు తో ఆరు దశలలో శుభ్రం చెసుకోవాలని తెలిపారు. అనంతరం కరపత్రాలు, ఓ. ఆర్. ఎస్. పాకెట్స్ పంపిణీ చేసి ఓ. ఆర్. ఎస్ ద్రావణం ఎలా తయారు చేసుకోవాలి, ఎక్కడ లభిస్తాయి. వంటి విషయం పై చైతన్యం కలిగించారు. అనంతరం ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఐదు సంవత్సరాల లోపు పిల్లల మరణాలను తగ్గించిండా నికే స్టాప్ డైయేరియా కార్యక్రమం ఈనెల 16వ తేదీ నుండి జులై 31వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమం లో టీబి. పర్యవేక్షకులు నాగిరెడ్డి ఏ. ఎన్. ఎమ్. చెన్నమ్మ,, ఆశా కార్యకర్త సరస్వతి అంగన్వాడీ కార్యకర్త రెడ్డెమ్మ మరియు తల్లులు, వృద్ధులు, పిల్లలు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 43 వినతులు

**కమిషనర్ ఎన్.మౌర్య**



తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 43 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా 12 మంది తమ సమస్యలు తెలుపగా, 31 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. కాగా తమ వార్డులో సమస్యలు పరిష్కరించాలని కార్పొరేటర్లు ఆదిలక్ష్మీ, కుడితి సుబ్రమణ్యం కోరారు. నగరంలోని కుమ్మరి తోపు నందు అదనంగా పబ్లిక్ ట్యాప్ ఏర్పాటు చేయాలని, సంజయ్ గాంధీ కాలనిలో ఓ మహిళ అక్రమ నిర్మాణం చేపట్టి హాస్టల్ నిర్వహిస్తున్నారు ఆక్రమణలు తొలగించాలని, టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, తుడా అపార్ట్మెంట్ వద్ద కాలువలు శుభ్రం చేయించాలని, కరకంబాడి డి మార్ట్ పక్కనున్న ప్రాంతంలో వేర్వేరు పేర్ల మీద బిల్లులు వస్తున్నాయి ఒకే పేరు మీద వచ్చేలా చూడాలని, రైల్వేకాలనిలో తవ్వి వదిలేసిన కాలువలు పూడ్చాలని, గిరిజన కళాశాలకు యుడిఎస్ కనెక్షన్ ఇప్పించాలని, పి.హెచ్ వర్కర్ గా పనిచేస్తూ నా భర్త మరణించాదని, తనకు ఉద్యోగం ఇప్పించాలని వనజ అనే మహిళ కోరారని, తనకు ఆస్తి లేకున్నా ఆన్లైన్ లో చూపించడం వలన తనకు పింఛన్ రావడం లేదు సరి చేయించాలని, జర్నలిస్ట్ కాలనిలో కుక్కల బెడద తగ్గేలా చూడాలని, తెలుగు తల్లి విగ్రహం కు కలశం ఏర్పాటు చేయాలని, బస్టాండ్ సమీపంలోని రోడ్లలో గుంతలు పూడ్చాలని, సత్యనారాయణ పురం వద్ద వేసిన కొత్త రోడ్డు నందు నిర్మాణ వ్యర్థాలు తొలగించాలని, కాటన్ మిల్లు నుండి రైల్వే గేట్ వరకు రోడ్డు మరమ్మత్తులు చేయాలని కోరారని తెలిపారు. ఆయా సమస్యలను విభాగాల వారికి పంపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, డీసీపీ మహాపాత్ర, దేవి కుమారి, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, డి.ఈ.లు, ఏసిపి లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

# రాణిపేటలోని తిరుమల మిషన్ హాస్పిటల్‌లో సెమినార్



తిరుపతి, జూన్ 16 మనం న్యూస్ :రాణిపేటలోని తిరుమల మిషన్ హాస్పిటల్‌లో జరిగిన కార్యాలయంలో ఆక్యుపేషనల్ హెల్త్ సర్వీసెస్‌పై ఒక రోజు సెమినార్‌ను ఆక్యుపేషనల్ హెల్త్ ట్రస్టీ డాక్టర్ జయరాజ్ ప్రారంభించారు. రాణిపేట మరియు దాని పరిసర ప్రాంతాలలో పనిచేస్తున్న వందలాది పారిశ్రామిక సంస్థల ఉద్యోగులకు అందించే ఆక్యుపేషనల్ మెడిసిన్ మరియు ఆరోగ్యం మరియు పునరావాస సేవలలో అభివృద్ధి మరియు సవాళ్లను చర్చించడానికి ఆక్యుపేషనల్ హెల్త్ సర్వీసెస్‌పై ఒక రోజు సెమినార్ జరిగింది. తిరుమల మిషన్ హాస్పిటల్ నిర్వహించిన ఈ సెమినార్‌లో, మురుగప్ప గ్రూప్స్, టాటా ఇంటర్నేషనల్, కోస్టల్, పాన్యూల్, స్టీల్1, తిరుమల కెమికల్స్, అల్ట్రామెరైన్ మరియు పిగ్మెంట్స్, స్టాల్ ఇండియా వంటి వివిధ కంపెనీల 60 మందికి పైగా సీనియర్ అధికారులు, కార్యనిర్వాహకులు మరియు ప్రతినిధులు పాల్గొని ఆక్యుపేషనల్ హెల్త్ సేవలను అందించడంలో సమస్యలు మరియు సవాళ్లపై అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ సెమినార్ ప్రారంభోత్సవానికి తిరుమల మిషన్ హాస్పిటల్ %జజుూ% ఆనంద్ రంగాచారి అధ్యక్షత వహించారు. తిరుమల మిషన్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న తిరుమల మిషన్ హాస్పిటల్, సామాజిక శ్రద్ధతో తక్కువ ఖర్చుతో పేదలకు వైద్య సేవలను అందిస్తోంది. అదనంగా, ఈ ప్రాంతంలో ఉన్న మెటల్ మరియు స్టంపింగ్ పరిశ్రమల గాయపడిన ఉద్యోగులకు ఉత్తమ వైద్యులతో చికిత్స అందిస్తున్నాము. ప్రభుత్వ సంస్థల సహకారంతో వెయ్యి మందికి పైగా కార్మికులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించాము. అదనంగా, మాదకద్రవ్యాలకు బానిసలైన వారిని రక్షించడానికి, తిరుమల మిషన్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న ఎన్.ఆర్. రామసామి పునరావాస కేంద్రం గత 15 సంవత్సరాలలో వెయ్యి మందికి పైగా ప్రజలకు చికిత్స అందించింది మరియు వారు మాదకద్రవ్య వ్యసనం నుండి విముక్తి పొందారు. కార్పొరేట్ సంస్థలలో మానవ వనరుల మారుతున్న బాధ్యతల గురించి మాట్లాడుతూ, ఆక్యుపేషనల్ హెల్త్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ జయరాజ్ ఈ సెమినార్‌ను ప్రారంభించి ఇలా అన్నారు వృత్తిపరమైన ఆరోగ్య సేవలు అనేక వందల సంవత్సరాలుగా ఉనికిలో ఉన్నాయి. కానీ దాని గురించి అవగాహన లేకపోవడం. 1960లో, వృత్తిపరమైన ఆరోగ్య సేవలు ప్రారంభించబడ్డాయి. ఇప్పుడు అది అన్ని సంస్థలకు వచ్చింది. పారిశ్రామిక ప్రాంగణంలో ప్రమాదాల బారిన పడిన వారికి ఏ వైద్య పరికరాలు ఉండాలి మరియు ఎలాంటి వైద్య సేవలు అందుబాటులో ఉండాలనే దానిపై అవగాహన ఉందని ఆయన అన్నారు.

తిరుమల మిషన్ హాస్పిటల్‌కు చెందిన వైద్యుడు డాక్టర్ హరిహరసుతన్ ఈ సెమినార్‌లో పాల్గొని వృత్తిపరమైన అత్యవసర వైద్యం మరియు తీవ్ర బాధాకరమైన పరిస్థితి నిర్వహణ గురించి మాట్లాడారు మరియు ఎన్.ఆర్. రామసామి పునరావాస కేంద్రం నుండి కన్సల్టెంట్ కవిత పాల్గొని మాదకద్రవ్య వ్యసనం కోసం వైద్య సేవలకు దూరంగా ఉండటంపై ప్రసంగించారు. ముందుగా, ఆసుపత్రి సీనియర్ మేనేజర్ ప్రశాంత్ కుమార్ పాల్ హాజరైన వారిని సెమినార్‌కు స్వాగతించారు. చివర్లో, ఆసుపత్రి డైటీషియన్ దర్శిని కృతజ్ఞతలు తెలిపారు.

# కులం పేరుతో ఫీల్డ్ అసిస్టెంట్ ను తొలగించడం నేరమా

**ప్రభుత్వ విప్, కూటమి ఎమ్మెల్యే థామస్ దృష్టికి తీసుకెళ్తాం...జనసేన ఇంచార్జి యుగంధర్ పొన్న.**



ఎస్ఆర్ పురం జూన్ 16 మనం న్యూస్... మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆఫీస్ వద్ద జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు చిరంజీవి ఆధ్వర్యంలో పత్రికా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్, మరియు జనసేన పార్టీ జీడీ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ యుగంధర్ పొన్న హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ యుగంధర్ పొన్న మాట్లాడుతూ మండలంలో గత పది సంవత్సరాలుగా ఎగువ కమ్మ కండ్రిక ఫీల్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్న వెంకటేశులు ను అకారణంగా , తొలగించడాన్ని జనసేన తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ పంచాయతీలో తెలుగుదేశం పార్టీ అని చెప్పుకొని దామోదరం నాయుడు, వెంకటేశులు నాయుడు, సోమశేఖర్ నాయుడు, మురళి నాయుడు అనువారు ఫీల్డ్ అసిస్టెంట్ గా పని చేయడానికి వీలు లేదని, అనేకమార్లు గొడవలు పడటం, అతని ఇబ్బంది పెట్టడం, అనేక సందర్భాల్లో చేశారని తెలిపారు. ఇక్కడ ఉంటే తెలుగుదేశం అయినా ఉండాలి, లేదా జనసేన అయినా ఉండాలని అతని విధులు అనేకమార్లు ఆటంకం కలిగించారని, దురుద్దేశపూర్వకంగా జిల్లా కలెక్టర్ గారికి తప్పుడు సమాచారం అందించారని ఈ సందర్భంగా తెలిపారు. అంబేద్కర్ సాక్షిగా ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేషులకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధంగా కులం, మతం, ప్రాంతం, భాషల ప్రాతిపదికన విభజించి చూడటాన్ని పూర్తిగా ఖండిస్తున్నామని తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్ కు జరిగిన అన్యాయాన్ని గౌరవ ప్రభుత్వ విప్ మరియు కూటమి ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ దృష్టికి తీసుకెళ్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ పురం మండల అధ్యక్షులు చిరంజీవి, కార్వేటినగరం మండల అధ్యక్షులు శోభన్ బాబు, పాలసముద్రం మండల అధ్యక్షుడు లతీష్, ఎస్ఆర్ పురం మండలం ఉపాధ్యక్షులు చార్లెస్, చందు, ప్రధాన కార్యదర్శి సురేష్, పుల్లూరు సర్పంచ్ పవన్, కార్వేటి నగర్ మండల ప్రధాన కార్యదర్శి ప్రతాప్, మండల బూత్ కన్వీనర్ సురేష్ రెడ్డి, నియోజకవర్గ యువజన సంయుక్త కార్యదర్శి అన్నామలై, నియోజకవర్గం బూత్ కన్వీనర్ యతీశ్వర్ రెడ్డి, యువజన నాయకులు చందు, జన సైనికులు పాల్గొన్నారు..

## సుగవాసి రాజారామ్ ఉన్నత పాఠశాలలో రాయలసీమ రారాజు పాలకొండరాయుడు

# సంస్మరణ సభలో పాల్గొన్న రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు





రాయచోటి, జూన్ 16,మనం న్యూస్: సోమవారం ఉదయం రాయచోటి పట్టణం మాసాపేట శ్రీ సుగవాసి రాజారామ్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాబృందం ఏర్పాటుచేసిన రాయలసీమ రారాజు రాయచోటి పెద్దాయన మాజీ ఎమ్మెల్యే మాజీ ఎంపీ స్వర్గీయ శ్రీ సుగవాసి పాలకొండరాయుడు గారి సంస్మరణ సభకు ముఖ్య అతిథిగా ఆహ్వానం మేరకు రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు గారు విచ్చేసిన సందర్బంగా ఉపాధ్యాయులు శాలువా కప్పి పూలమాల వేసి ఘనస్వాగతం పలికారు,కార్యక్రమంలో స్వర్గీయ శ్రీ సుగవాసి పాలకొండరాయుడు గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.,

ఈసందర్బంగా ప్రసాద్ బాబు గారు మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన రాయచోటిలో విద్యకు సరైన సదుపాయాలు లేనందున మా పూర్వీకులు మాసాపేట యందు అప్పటి ప్రభుత్వం పిలుపుమేరకు ఐదు ఎకరాల స్థలాన్ని మరియు ఐదు లక్షల రూపాయలు విరాళం ఇచ్చి పాఠశాల భవనాలు నిర్మించడానికి సహాయం చేశారు.అప్పటినుండి చుట్టుపక్కల గ్రామాల ఎన్నో వేలమంది విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే క్రమంలో మా తండ్రిగారు శ్రీ సుగవాసి పాలకొండరాయుడు గారు యొక్క విశేష అధికారాలు ఉపయోగించి ఈ పాఠశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించారు,తన తండ్రి చూపిన బాటలోనే రాయచోటి నియోజకవర్గ ప్రాంతంలో విద్యా వ్యాప్తికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు, ఈనాడు ఈ పాఠశాల రాయచోటి నియోజకవర్గంలో ఉన్నతమైన పాఠశాలగా ఎదగడానికి ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలియజేశారు అదేవిధంగా ఉపాధ్యాయులు పట్ల మా తండ్రిగారికి ఎనలేని భక్తి గౌరవాలు కలిగి ఉండేవారు ,ఇప్పటికీ నూరు శాతం మంది ఉపాధ్యాయులు మా తండ్రిగారి పట్ల గౌరవ అభిమానులు కలిగి ఉన్నారు అని చెప్పడంలో నేను గర్వపడుతున్నాను,ప్రపంచ స్థాయి పోటీకి తట్టుకునేటట్లు విద్యార్థిని విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత మనందరి పైన ఉన్నదని ఆయన అన్నారు. అదేవిధంగా విద్యార్థులు అందరూ ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగితే అత్యున్నత శిఖరాలైనటువంటి ఐఏఎస్ ఐపీఎస్ డాక్టర్లు ఇంజనీర్లుగా ఉన్నతమైన ఉద్యోగాలు సంపాదించే విధంగా ఈ పాఠశాల యొక్క పేరును మీరు నిలబెట్టాలని నేను కోరుకుంటున్నాను ఆ క్రమంలో విద్యకు సంబంధించి ఎటువంటి సహాయ సహకారాలు అందించడానికి అయినా నేను ముందుంటానని అదేవిధంగా ఉత్తమ పేద విద్యార్థినీ విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం మా తండ్రి గారి పేరుమీద సహాయ సహకారాలు అందిస్తానని సభాముఖంగా తెలియజేస్తున్నాను, ఈ సమస్మరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన మా కుటుంబ సభ్యులు, గ్రామస్తులు మరియు ఉపాధ్యాయ బృందానికి విద్యార్థిని విద్యార్థులకు నేను హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను, ఈ కార్యక్రమంలో సుగవాసి శ్రీనివాసులు, సుగవాసి విద్యా ధర్, సుగవాసి జానకిరామ్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, సుగవాసి ఆనంద్, సుగవాసి శ్యామ్ కుమార్, సుగవాసి నాగేంద్ర, కారంశెట్టి గిరి, చింతం గోపాలకృష్ణయ్య, మన్నేరు రామాంజ నేయులు, బడిశెట్టి రవి, బండకింద మనోహర్, వాకా వాసు, కొండేటి సహదేవ, పాఠశాల ప్రధానో పాధ్యాయ ులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## రామసముద్రం తహసిల్దార్‌గా మహమ్మద్ అజారుద్దీన్ బాధ్యతలు



రామసముద్రం జూన్ 16 మనం న్యూస్: రామసముద్రం తహశీల్దార్ గా సోమవారం మహమ్మద్ హజారుద్దీన్ భాద్యతలు స్వీకరించారు.ఇంతకముందు బి కొత్తకోట తహసిల్దార్ గా బాధ్యతలు వహిస్తూ బదిలీపై రామసముద్రం తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న తహసిల్దార్ నిర్మలాదేవి మధనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో పాలనాధికారిగి బదిలీపై వెల్లారు.నూతనంగా భాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ మహమ్మద్ హజారుద్దీన్ మాట్లాడుతూ, మండలంలోని రెవిన్యూ సమస్యలపై దృష్టి పెడుతున్నానని,నా దృష్టికి వచ్చిన రైతుల సమశ్యలపై ఎప్పటికప్పుడు న్యాయం చేస్తానని ఆయన తెలిపారు.అలాగ దృవీకరణ పత్రాలుగాని, ప్రతి ఒక్క రెవిన్యూ సమశ్కలపై సిబ్బంది తో చర్చించి అన్నివిధాలా ప్రజలకు అందుబాటులో ఉంటానని నూతనంగా విధులు నిర్వహించిన తహసిల్దార్ మహమ్మద్ హజారుద్దీన్ తెలిపారు.

## చెత్త నుండి సంపద తీసుకురావాలి

**ఈ ఓ పి ఆర్ డి గఫూర్ భాష**



రామసముద్రం, జూన్ 16 మనం న్యూస్: చెత్త నుంచి సంపద తయారీ ని ప్రతి గ్రామంలో అందుబాటులోకి తీసుకురావాలని డిప్యూటీ ఎంపిడిఓ గఫూర్ అన్నారు. మండల కేంద్రం లోని ములభాగల్ రోడ్డు లో ఎస్ డబ్ల్యూ పీ సీ షెడ్ ను పంచాయతీ కార్యదర్శి ముని స్వామి నాయక్ కలిసి పరిశీలిం చారు. ఆయన మాట్లాడుతూ త్వరగా పాడైన షెడ్లు ను మర్మత్తులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని, అలాగే ప్రతి రోజు తడి, పొడిచెత్త వేరు చేసి వర్మీ కంపోస్ట్ తయారు చేయాలని పారిశుద్ధ్య కార్మికులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో గఫూర్, మునిస్వామి నాయక్ కార్మికులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు ప్రతిరోజూ మందులు పిచికారీ చేయండి.

**కమిషనర్ ఎన్.మౌర్య**



నగరంలోని మురుగునీటి కాలువల్లో దోమలు వృద్ధి చెందకుండా మందులు పిచికారీ చేయించాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం నగరంలోని స్కావెంజర్స్ కాలనిలో పారిశుద్ధ్య పనులను కమిషనర్ కార్పొరేటర్ దూది కుమారి , అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని పలు ప్రాంతాల్లో మురుగునీరు నిల్వ ఉండడంతో దోమలు వృద్ధి చెందుతున్నాయని అన్నారు. దోమలు వృద్ధి చెందకుండా మందులు పిచికారీ చేయాలని అన్నారు. అలాగే స్కావెంజర్స్ కాలనిలో డ్రైనేజీ కాలువలు, రోడ్లు వేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అక్కడక్కడ రోడ్లపైన ఉన్న గుంతలను పూడ్చాలని అన్నారు. మురుగునీటి కాలువల్లో చెత్త తొలగించాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, రెవెన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి మూర్తి, డి.ఈ.రాజు, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి తదితరులు ఉన్నారు.

## మండల సర్వేయర్‌గా నరేంద్ర



రామసముద్రం జూన్ 16 మనం న్యూస్: తాహిసీల్దార్ కార్యాలయంలో మండల సర్వేయర్ గా నరేంద్ర బాబు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న నాగరాజు బదిలీపై తంబళ్లపల్లికి వెళ్లారు.నరేంద్ర బాబు మాట్లాడుతూ మండలంలో భూసమస్య ల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు.

## ఐరాల మండలం నూతన తాసిల్దార్‌గా బాధతో చేపట్టిన లోకేశ్వరి.



బంగారుపాలెం ఐరాల జూన్ 16 మనం న్యూస్: పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలంనూతన తాసిల్దార్ గా సోమవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో పదవి బాధ్యతలు చేపట్టిన లోకేశ్వరి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐరాల మండలంలోని ప్రజలకు రాజకీయ నాయకులకు. మీడియా మిత్రులకు. మండలంలోని సమస్యలను తెలుసుకొని ప్రజలకు అందుబాటులో ఉండి ఆ సమస్యను పరిష్కరించడానికి ముందు ఉంటానని అన్నారు. గ్రామాల్లో ఏ సమస్య ఉన్న మా అధికారులు ముందుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిటి మహేష్ పలువురు అధికారులు పాల్గొన్నారు

## తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న అలనాటి సినీ నటులు





తిరుమల, జూన్ 16, మనం న్యూస్:కలియుగ దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని మాజీ మంత్రి ఆర్కే రోజా, సినీనటి మీనా, మరియు నటి ఇంద్రజ సోమవారం ఉదయం స్వామివారి నైవేద్య విరామ సమయం అనంతరం స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు దర్శనం అనంతరం ఆలయంలోని రంగనాయక మండపంలో వేదపండితులు వేద ఆశీర్వచనం చేయగా టిటిడి అధికారులు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ ముగ్గురు హీరోయిన్స్ 1990 సంవత్సరం నుంచి 2000 సంవత్సరాల కాలంలో వరుస సినిమాలలో పలు భాషల్లో నటించి ప్రేక్షకులను అలరించారు. స్థానికులు, స్వామివారి దర్శనార్థం వచ్చిన భక్తులు వీరితో ఫోటోలు తీసుకునేందుకు పోటీ పడడంతో ఇందుకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు
### చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని



తిరుపతి రూరల్, జూన్ 16 (మనం న్యూస్) విశాఖపట్నం ఆర్కే బీచ్ లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు. అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుక సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్. విశాఖపట్నం ఆర్కే బీచ్ లో నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవం ఏర్పాట్లపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, సహచర మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు.

## శిశు మరణాలు లేని సమాజం నిర్మిద్దాం
### చిత్తూరు జిల్లా ఇంచార్జ్ జి. విద్యాధరి

చిత్తూరు, జూన్ 16:శిశు మరణాలు లేని సమాజం నిర్మిద్దామని ఇన్చార్జి కలెక్టర్ జి విద్యాధరి పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరఫున నిర్వహిస్తున్న స్టాప్ డయేరియల్ క్యాంపెయిన్ ప్రోగ్రాం గోడ పత్రికలను ఇన్చార్జి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి సుధారాణి , నోడల్ అధికారి డాక్టర్ హనుమంతరావు సంయుక్తంగా నిర్వహిస్తున్న "ఇంటెన్సిఫైడ్ డయేరియాల్ కంట్రోల్ ఫోర్ట్ నైట్" (%×ణజఖీ%) శిశు మరణాల నివారినే ఈ కార్యక్రమం ఉద్దేశంఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ 0–5 సంవత్సరాలలోపు ఉన్న పిల్లలు అందరిని ఏఎన్ఎం, ఆశ, అంగన్వాడి కార్యకర్తలు ఇంటింటి సర్వే నిర్వహించి పిల్లల లిస్టు తయారుచేసి తల్లిదండ్రులందరికీ ఈరోజు నుంచి అనగా ఈనెల 16 నుంచి జూలై 31 వరకు ఈ కార్యక్రమం ద్వారా ప్రజలందరికీ అవగాహన కల్పించవలెను. అలాగే అందరి పిల్లలకు రోట వాక్సినేషన్ తప్పక వేయించుకునేటట్లు తెలపాలి. అన్ని పిహెచ్సిలు, హెల్త్ వెల్నెస్ సెంటర్లు, అంగన్వాడీల నందు ఓ ఆర్ ఎస్ కార్నర్ తప్పకుండా పెట్టించవలెను. ఎవరైనా అనుమానిత పిల్లలకు డయేరియా లక్షణాలు ఉంటే వెంటనే ఓ ఆర్ ఎస్ మరియు జింక్ మాత్రలతో చికిత్స ప్రారంభించి 14 రోజులు కంటిన్యూగా ఇస్తే బిడ్డకు వెనకటికి డయేరియా రాకుండా ఉంటది. కావున అందరూ లైన్ డిపార్ట్మెంట్ తో కలిసి "స్టాప్ డయేరియా క్యాంపింగ్–2025"కార్యక్రమం ద్వారా విజయవంతం చేయాలని తెలిపారు అలాగే

## తిరుచానూరు పంచాయతీ కార్యదర్శిగా పి.ఎన్.మణి



తిరుచానూరు, జూన్ 16 (మనం న్యూస్) తిరుచానూరు రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శిగా పి.ఎన్.మణి సోమవారం బాధ్యతలు చేపట్టారు.గతంలో ఇక్కడ ఇన్ ఛార్జ్ పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన మాధురి యర్రావారిపాళెం ఈవోపిఆర్డీ బదిలీ అయ్యారు.రేణిగుంట మండలం రేణిగుంట మేజర్ పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన పి.ఎన్.మణి సాధారణ బదిలీలల్లో భాగంగా తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు పంచాయతీ కార్యదర్శిగా బదిలీ పై వచ్చారు.పంచాయతీ సిబ్బంది,పారిశుద్ధ్య కార్మికులు కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు.

## దేశంలో బిజెపి నాయకత్వంలో సుస్థిర పాలన సాగుతుంది







పూతలపట్టు జూన్ 16(మనం ):బిజెపి నాయకత్వంలో దేశంలో సుస్థిర పాలన సాగుతుందని బిజెపి మండల అధ్యక్షుడు ప్రసాద్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల సుపరిపాలన ప్రజల్లోకి తీసుకెళ్లాల సోమవారం పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలనప్రజల్లోకి తీసుకెళ్లడంతో ప్రగతి పథంలో పయనిస్తుందన్నారు 11 నెల పాలనపై జూలై 9 వరకు వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది కార్యక్రమంలో పూతలపట్టు మండల అధ్యక్షుడు ఎం ప్రసాద్ ప్రధాన కార్యదర్శి లావణ్య ఉపాధ్యక్షులు సుశీల్ కుమార్ బాలకృష్ణ సీనియర్ నాయకులు సోమశేఖర్ చౌదరి భాస్కర్ త్యాగరాజులో పాల్గొంటారు.

## బి కొత్తకోటలో బీటెక్ విద్యార్థి ఉరేసుకుని ఆత్మహత్య

బి. కొత్తకోట, జూన్ 16,మనం న్యూస్: బి కొత్తకోట మండలంలో బీటెక్ విద్యార్థి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన విషాదకర సంఘటన సోమవారం సాయంత్రం జరిగింది. సీఐ జీవన్ గంగా నాథ్ బాబు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని బడికాయలపల్లికి చెందిన మల్లికార్జున కొడుకు కే.వంశీ(18) బీటెక్ చదువుతున్నాడు. కుటుంబీకులతో టమోటాలు కోయడానికి తన పొలం వద్దకు వెళ్లాడు. తల్లిదండ్రులతో కలిసి టమాటాలు కోశాడు. భోంచేసి కంప్యూటర్ క్లాసులకు వెళ్లాలని ఇంటికొచ్చి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సాయంత్రం ఇంటికి వచ్చిన తల్లిదండ్రులు తన ఒక్కదాని ఒక కొడుకు ఉరేసుకొని చనిపోవడానికి చూసి కన్నీరు మున్నీరుగా విలపించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

## కరెంట్ షాక్ కొట్టి యువరైతు పరిస్థితి విషమం



రామసముద్రం, జూన్ 16,మనం న్యూస్: టమోటాలు ట్రాక్టర్ లోకి లోడ్ చేస్తుండగా, పైనే వేలాడుతున్న విద్యుత్ వైర్లు తలకు తగిలి ఓ యువరైతు కరెంట్ షాక్ గురయ్యాడు. సోమవారం అన్నమయ్య జిల్లాలోని, మదనపల్లె నియోజకవర్గం, రామసముద్రం మండలంలో చోటు చేసుకున్న ఘటనపై బాధితుడి కుటుంబీకులు, పోలీసులు తెలిపిన వివరాలు.. మండలంలోని నారిగానిపల్లికి చెందిన వెంకటరమణ కొడుకు భాస్కర్ (35) తన పొలంలో పండించిన టమోటాలను ఉదయం నుంచి సాయంత్రం వరకు కూలీలతో కోయించాడు. టమోటాలను క్రియేట్ లకు పేర్చి మదనపల్లె మార్కెట్ కు తరలించేందుకు ట్రాక్టర్లోకి లోడ్ చేస్తుండగా, తలపైనే వేలాడుతున్న విద్యుత్ వైర్లు ప్రమాదవశాత్తు తలను తాకి కరెంట్ షాక్ కొట్టి తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబీకులు గమనించి వెంటనే బాదితుని మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన చికిత్సలు అందించారు. అయితే అతని పరిస్థితి మరింత విషమంగా మారిందని డాక్టర్లు తిరుపతి రియాకు వెళ్లాలని రెఫర్ చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.

### బంగారు పాల్యం మండలంలోని వెన్నుపోటు పుస్తకాన్ని
# ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే మాజీ జడ్పీ చైర్మన్.



బంగారుపాళ్యం జూన్ 16 మనం న్యూస్: బంగారుపాళ్యం మండలం మాజీ జిల్లా పరిషత్ చైర్మెన్ ఎం బి కుమార్ రాజా నివాసం నందు సోమవారంకూటమి ప్రభుత్వ ఏడాది పాలనా వైఫల్యాలపై వైయస్ఆర్సీపీ రూపొందించిన5 కోట్ల మంది రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు అనే పుస్తకాన్ని ఆవిష్కరించిన పూతలపట్టు మాజీ శాసనసభ్యులు సునీల్ కుమార్ , అనంతరం పూతలపట్టు నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ– కూటమి పాలనను ప్రజలు వైయస్ జగన్ ఏడాది పాలనతో పోల్చి చూస్తున్నారు– వైయస్ జగన్ అంటే నమ్మకం... చంద్రబాబు అంటే మోసం– వైయస్ఆర్సిపీ ప్రభుత్వం ప్రజల కోసం బంగారు భవిష్యత్తు నిర్మించింది– చంద్రబాబు పాలన వాటిని విధ్వంసం చేయడానికే పరిమితమైంది– ఏడాది విధ్వంసకర పాలనకు ఈ పుస్తకం అద్దం పడుతోంది– వాస్తవాలు తెలుసుకునేందుకు ప్రజలకు అందుబాటులో ఈ పుస్తకం ఉంచుతాం అని సునీల్ కుమార్ తెలిపారు...చంద్రబాబు నేతృత్వంలో ఏడాది కిందట ఏర్పడిన కూటమి ప్రభుత్వం తన పాలనతో ప్రజలకు చీకటి రోజులను మిగిల్చిందని, చంద్రబాబు నాయుడు ఆయన తనయుడు లోకేష్లు రాష్ట్రంలో రెడ్బుక్ రాజ్యాంగం పేరుతో ఒక అరాచకాన్ని సృష్టించారని తెలిపారు..ఈ కార్యక్రమం లో రాష్ట్ర పాల ఏకరి సంఘం అధ్యక్షులు ఎం.బి. కుమార్ రాజా, మాజీ సింగిల్ విండో చైర్మెన్ దత్తాత్రేయ రెడ్డి, సీనియర్ నాయకులు థామస్, బంగారుపాళ్యం వైస్ సర్పంచ్ కామరాజు, జిల్లా సేవాదల్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి, మండల యువత అధ్యక్షుడు గజేంద్ర, నాయకులు రఘుపతి రాజు, జంబువారిపల్లె చిన్నా,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమ పాలనే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### మేకల తిరుమలరెడ్డి

### 400 క్వింటాల రాయితీ వేరుశనగ విత్తనాలు పంపిణీ.



రామచంద్రపురం:రాష్ట్రంలో రైతులకు సంక్షేమ పాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మండల టిడిపి అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని రైతు సేవ కేంద్రాలలో రాయితీ విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులు పంట సాగు చేసుకునేందుకు వీలుగా 400 క్వింటాల్ రాయితీ వేరుశనగ విత్తనాలను ప్రభుత్వం అందించింది అన్నారు. మండలంలో 11 సచివాలయాల పరిధిలో 8 రైతు సేవ కేంద్రాలలో వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా 30 కేజీల బస్తా వేరుశనగ విత్తనాలను రాయితీతో పంపిణీ చేస్తున్నామన్నారు. చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎన్. చిన్నబాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ పథకం ప్రవేశపెట్టి, అర్హులైన రైతులందరికీ ప్రభుత్వం త్వరలో ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల పక్షపాతని కొనియాడారు. వ్యవసాయ శాఖ అధికారులు బి మమత మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకానికి రైతులందరూ ఈ కేవైసీ చేసుకోవాలన్నారు. రైతులు తమ పొలాలలో పండించిన పంటలను ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలన్నారు. రబీ సీజన్లో రాయితీ వేరుశనగ విత్తనాలు తీసుకొని రైతులకు మొదట ప్రాధాన్యతగా ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు చేకూరి జనార్దన్ చౌదరి, బి రమణ రెడ్డి, పంతల వెంకటేష్ నాయుడు, బి విజయ్ కుమార్ రెడ్డి, బి లీల ప్రకాష్, గజ్జల మహేష్ రాయల్, పి చిట్టిబాబు, యారం జవహర్ రాయల్. పచార్ల జగదీష్ రాయల్, కే మోహన్ రెడ్డి. అగ్రికల్చర్ అసిస్టెంట్ కార్తీక్, ఢిల్లీ, రైతులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 107, 108 లను రద్దు చేయాలి

### ఏ ఐ ఎస్ ఎఫ్



రామసముద్రం, జూన్ 16 మనం న్యూస్:ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ రామసముద్రం మండల ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం, జూన్ 16న విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి మాధవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ, మెరిట్ ఆధారంగా ఎమ్ బి బి ఎస్ సీట్లు సాధించిన పేద విద్యార్థులకు శాపంగా మారుతున్న ప్రభుత్వం. జారీ చేసిన జి ఓ నంబర్ 107, 108లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ జీవోలు సామాన్య విద్యార్థులకు అత్యంత అన్యాయంగా మారాయని, ప్రజా విద్యను కార్పొరేటీకరణ దిశగా తీసుకెళ్తున్నాయనీ ఆయన అసహనం వ్యక్తం చేసారు.అలాగే రాష్ట్రంలో కొత్తగా స్థాపించబడ్డ 17 మెడికల్ కాలేజీలను పి4 మోడల్ (పబ్లిక్–ప్రైవేట్–పార్టనర్షిప్) ద్వారా నడపాలన్న ప్రభుత్వం నిర్ణయం విద్యను లాభదోపడి వస్తువుగా మలచే దిశగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ నిర్ణయం వెనక్కు తీసుకోవాలని, పూర్తిగా ప్రభుత్వ నిర్వహణలోనే ఈ కళాశాలలు కొనసాగించాలని ఏ ఐ ఎస్ ఎఫ్ గా డిమాండ్ చేస్తున్నామని అన్నారు .విద్యను వ్యాపారంగా కాకుండా హక్కుగా భావించే దిశగా ప్రభుత్వం నడవాలని, పేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తో చెలగాటమాడవద్దని అన్నారు అలాగే విద్యార్థుల పట్ల ప్రభుత్వ తీరు మార్చుకోకపోతే పెద్ద ఎత్తున విద్యార్థులను కలుపుకొని ధర్నా, నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు.ఈ సమావేశంలో మండల , కార్యదర్శి ఇలాహి, ఉపాధ్యక్షులు మణికంఠ, గర్ల్స్ కన్వీనర్ కో కన్వీనర్లు పూజ, నిరీష, మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

## తండ్రిపై దాడి చేసిన కుమారుడికి జైలు శిక్ష



చౌడేపల్లి జూన్ 16 మనం న్యూస్: తండ్రిపై దాడి చేసి అతని మరణానికి కారకుడైన కుమారుడిని రిమాండ్కు తరలించినట్లు ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు ఆయన కథనం మేరకు... చౌడేపల్లి మండలం ఏ కొత్తకోట పంచాయతీ అంకుతోటపల్లి గ్రామానికి చెందిన చిన్నపరెడ్డి పై అతని కుమారుడు మనోహర్ రెడ్డి మార్చి 30న తీవ్రంగా దాడి చేసి గాయపరిచాడు దీంతో మనోహర్ రెడ్డి తో పాటు అతని భార్య సరస్వతి లపై కేసు నమోదు చేశారు చిన్నపరెడ్డి ఏప్రిల్ 9న ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యి తీవ్ర మనోవేదనకుగురై ఏప్రిల్ 21న మరణించాడు దీంతో ఆ కేసులో పరారీలో ఉన్న ముద్దాయి అయిన మృతుడు చిన్నపరెడ్డి కుమారుడు మనోహర్ రెడ్డిని అరెస్ట్ చేసి పుంగనూరు న్యాయస్థానంలో హాజరుపరచగా జడ్జి రిమాండ్కు ఆదేశించినట్లు ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు.

## సదుం తహసీల్దారుగా ప్రమీల నియామకం



మనం న్యూస్ సదుం జూన్ 16 :చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం సదుం మండలం తహసీల్దార్ గా ప్రమీల సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఆమె కడప కలెక్టరేట్ నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. గత నెలలో ఇన్చార్జి తహసిల్దార్ గా చేరిన జయప్రకాష్ ను చిత్తూ రు రూరల్ కు బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆమెను మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కలిసి సన్మానించారు అదేవిధంగా తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీనివాసులు రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి ,భువన్ కుమార్ , మారుతీశ్వర్ రెడ్డి, మున్రెడ్డి, సిరన్న గారి పవన్,బాబు,తదితరులు పాల్గొన్నారు.

## అతిసార నివారణకు కృషి చేద్దాం



డాక్టర్ పవన్ కుమార్. చౌడేపల్లి జూన్ 16 మనం న్యూస్: అతిసార వ్యాధి నివారణకు కృషి చేద్దామని మండల వైద్యాధికారి పవన్ కుమార్ అన్నారు సోమవారం మండల కేంద్రమైన చౌడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నివారణ పై ర్యాలీ పలువురికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ పవన్ కుమార్ ప్రసంగిస్తూ ఈగలు వాలిన ఆహారం తీసుకోవడం వల్ల కలుషితమై వాంతులు వీరేచనాలు కలుగుతాయి అన్నారు ఈ కార్యక్రమాన్ని ఈనెల 16 నుంచి 31 తేదీ వరకు మండల వ్యాప్తంగా జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఓఆర్ఎస్ ద్రావణం చేసుకునే విధానాన్ని వివరించారు బాగా కడిగిన తర్వాతనే పండ్లు కూరగాయలు ఉపయోగించాలని చెప్పారు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు అనంతరం ఆహార నియమాలను వివరించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు బహుద్దీన్ జమున ఎం ఎల్ హెచ్ పి లు ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## తహసిల్దార్ ను సన్మానించిన. గువ్వల రమేష్ రెడ్డి



చౌడేపల్లి జూన్ 16 మనం న్యూస్.: చౌడేపల్లి మండలం నూతన తహసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన పార్వతిని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి ఘనంగా సత్కరించారు సోమవారం స్థానిక కార్యాలయంలో ఆయన పార్వతికి పుష్పగుచ్ఛం అందించి దుశాల వాలతో సత్కరించారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మండలంలో నెలకొని ఉన్న రెవెన్యూ సమస్యలను త్వరితగతన పరిష్కరించాలని గువ్వల రమేష్ రెడ్డి తాసిల్దార్ పార్వతిని కోరారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆవుల రామచంద్రయ్య పూల చంద్రమౌళి వేలూరు సుబ్రహ్మణ్యం బోయకొండ సుబ్బు రమణ గని కుమార్ రెడ్డి మండలంలోని నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## తహసిల్దార్ ను సత్కరించిన మాల మహానాడు నాయకులు



చౌడేపల్లి జూన్ 16 మనం న్యూస్: చౌడేపల్లి మండలానికి నూతనంగా నియమితులైన తహసిల్దార్ పార్వతిని మాల మహానాడు సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు సోమవారం స్థానిక కార్యాలయంలో ఆమెకు పుష్ప గుచ్ఛమందించి సత్కరించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొత్తపల్లి మని నియోజకవర్గ ఇన్చార్జి కృపామని ఉపాధ్యక్షులు రెడ్డి శ్రీరాములు జనరల్ సెక్రెటరీ నక్క సురేష్ కమిటీ సభ్యులు గుట్ట రెడ్డి శేఖర్ ఆర్టిస్ట్ నరసింహులు ఎల్లకుంట్ల మని ముకుంద వెంకీ అంజి తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులపై దాడులకు పాల్పడుతున్న గంజాయి బ్యాచ్, మందుబాబులు.

శ్రీకాళహస్, జూన్ 16, శ్రీకాళహస్తి పట్టణంలోని పలు ప్రాంతాలలో గంజాయి బ్యాచ్ ఆగడాల రోజురోజుకుశృతిమించిపోతున్నాయి. శ్రీకాళహస్తీశ్వర ఆలయ పరిసర ప్రాంతాలలో పలువురు భక్తులపై దాడులకు కూడా తెగబడుతున్నట్టు విమర్శలున్నాయి. ఈ నేపథ్యంలో ఇటీవల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలు, కళాశా లు ప్రారంభమయ్యాయి. విద్యార్థులపై ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ తో పాటు గంజాయి బ్యాచ్ దాడులకు తెగ తెగ పడుతున్నాయని విమర్శలు ఉన్నాయి. పట్టణంలో వన్ టౌన్ పరిసర ప్రాంతాలలో పాఠశాలలో, ప్రైవేట్ కళాశాలలు ఉన్నాయి. సోమవారం మధ్యాహ్నం ప్రాంతంలో సమీపంలోని కళాశాల కు చెందిన విద్యార్థులపై నారద పుష్కరిణి వద్ద దాడులకు తెగబడింది. అంతటితో ఆగకుండా విద్యార్థులను వెంబడించి సుమారు 15 మంది గంజాయి బ్యాచ్ సొసైటీ పాల కేంద్రం ఎదురుగా మరోసారి దాడికి పాల్పడ్డారు. వారి వద్ద ఉన్న మరణ ఆయుధాలతో మిమ్మల్ని ఈ రోజు ఇక్కడే చంపేస్తామంటూ కత్తులు చూపించి బెదిరించారు. చుట్టుపక్కల వారు అడ్డుపోయినప్పటికీ వారిపై కూడా తిరగబడ్డారు. నాలుగు రోడ్ల సర్కిల్ కావడంతో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించింది. ట్రాఫిక్ కావడంతో జనాలు ఎక్కువగా గుమ్మి కూడటంతో గంజాయి బ్యాచ్ పరారయ్యారు. నారద పుష్కరణ వద్ద, సొసైటీ పాల కేంద్రం వద్ద సీసీ కెమెరాలు ఉండడంతో అక్కడ నుంచి పారిపోయినట్లు తెలుస్తుంది. డ్రోన్ కెమెరాలతో అసాంఘిక శక్తులు ఆట కట్టిస్తామని పోలీసులు చెబుతున్నప్పటికీ ఆచరణలో పట్టించుకోవడం లేదని విమర్శలు ఎక్కువవుతున్నాయి. ఇప్పటికైనా పోలీసులు స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# లక్ష్మణ రాజు (పతి రాజు), దాతృత్వంతో విద్యా ఉపయోగకర వస్తువులు పంపిణీ





చౌడేపల్లి జూన్ 16 మనం న్యూస్: మండలంలోని పలు పాఠశాలల్లో దాతలు విద్యా ఉపయోగకర వస్తువులను విద్యార్థులకు పంపిణీ చేశారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు లక్ష్మణ రాజు (పతి రాజు) దాతృత్వంతో శెట్టిపేట పదేళ్లపల్లి యువజనుల ఆధ్వర్యంలో రెండు పంచాయతీలలోను పాఠశాలల్లో గల విద్యార్థులకు సోమవారం పంపిణీ చేశారు శెట్టిపేట మేకల చిన్న పల్లి పందిళ్ళపల్లి ప్రాథమిక పాఠశాలలతో పాటు మేకల చిన్న పల్లి ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు దాదాపు రూ 2 లక్షల విలువచేసే నోటు పుస్తకాలు స్టడీ మెటీరియల్ పెన్నులు పెన్సిళ్లు వంటి విద్య ఉపయోగకర వస్తువులు పంపిణీ చేశారు అదేవిధంగా శెట్టిపేట పాఠశాలలో గ్రౌండ్ ఫ్లోర్ మ్యాట్ మేకల చిన్న పల్లి అంగన్వాడి కేంద్రానికి స్మార్ట్ టీవీ వంటివి బహూకరించారు ఈ కార్యక్రమంలో యువజన నాయకులు సాగిరాజు ప్రదీప్ రాజు వెంకటరమణ సుధాకర్ ప్రవీణ్ కుమార్ రాఘవేంద్ర రాజు కుమార్ సుబ్రహ్మణ్యం ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు స్థానికులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూల్స్ వాహనాల తనిఖీ

**ఆర్టీవో దామోదర్ నాయుడు.**



శ్రీకాళహస్తి జూన్ 16, మనం న్యూస్, ప్రైవేట్ స్కూల్ వాహనాలను తనిఖీలు నిర్వహించిన ఆర్టీవో దామోదర్ నాయుడు. స్థానిక ఆర్టీవో కార్యాలయంలో శ్రీకాళహస్తి పట్టణంలోని పాఠశాలల మరియు కళాశాలల కరస్పాండెంట్స్ మరియు ప్రిన్సిపల్ లతో సమావేశం సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మోటార్ వాహన తనిఖీ అధికారి దామోదర్ నాయుడు మాట్లాడుతూ ఈ కొత్త విద్యా సంవత్సరంలో పాఠశాల బస్సులు మంచి కండిషన్లో ఉంచుకోవాలని తెలిపారు. శ్రీకాళహస్తి పరిధిలో ఉన్న మొత్తం 90 బస్సులలో ఇప్పటివరకు 70 బస్సులు మాత్రమే ఫిట్నెస్ పొందాయని మిగిలిన 20 బస్సులు ఇంకా ఫిట్నెస్ తనిఖీ చేయించవలసిన అవసరం ఉందని తెలిపారు. అలాగే వారు మాట్లాడుతూ స్కూల్ బస్సులు నడిపే డ్రైవర్లకు కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని అలాగే ఆ వాహనం నడపడంలో కనీసం ఐదు సంవత్సరముల అనుభవం ఉండాలని మరియు వారి వయస్సు 60 సంవత్సరాలకి పైబడరాదని తెలియజేశారు. స్కూల్ యాజమాన్యాలు ఎప్పటికప్పుడు వాహనాల కండిషన్ తనిఖీ చేయాలని తెలియజేశారు. ప్రతి బస్సు నందు డ్రైవర్ తో పాటు ఒక అటెండర్ కచ్చితంగా ఉండాలని, ఈ అటెండర్ విద్యార్థులను బస్సు ఎక్కించినప్పుడు, దిగినప్పుడు సహాయ పడవలెను అని మరియు బస్సు నడుస్తున్నప్పుడు బస్సు తలుపును కచ్చితంగా లాక్ చేసి ఉంచవలనని తెలిపారు. పాఠశాల బస్సులకు సంబంధించిన నియమ నిబంధనలు తెలుపుతూ అందుకు సంబంధించిన ప్రభుత్వ ఆదేశాల కాపీలను అందరికీ అందజేశారు. ఈ సమావేశంలో ఆక్స్ఫర్డ్ స్కూలు కరస్పాండెంట్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మోటార్ వాహన తనిఖీ అధికారి వారు తెలిపిన నియమ నిబంధనల ప్రకారం బస్సులను నడుపుతామని విద్యార్థుల భద్రతపై జాగ్రత్త వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మరియు ఏర్పేడు పాఠశాలల కరస్పాండెంట్స్ పాల్గొన్నారు.

# దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ బోయకొండ పర్యటన






చౌడేపల్లి జూన్ 16 మనం న్యూస్: ఆంధ్ర రాష్ట్రము, చిత్తూరు జిల్లా, చౌడేపల్లి మండలము, దిగువపల్లి గ్రామములో ప్రముఖ శక్తి క్షేత్రంగా విరాజిల్లుతున్న, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానమునకు నేడు అనగా 16.06.2025 వ తేదీన శ్రీయుత కమీషనరు, దేవదాయ శాఖ, విజయవాడ వారు గౌరవనీయులు శ్రీ రామచంద్ర మోహన్ గారు విచ్చేసినారు. దేవస్థానము నందు శానిటేషన్, %ు% లైన్లు, ప్రసాదములు మొదలగు వాటిపై మరియు భక్తులకు శ్రీ అమ్మవారి దర్శనము సులువుగా జరిగినట్లు విలువైన సలహాలు మరియు సూచనలు జారీ చేసియున్నారు. అలాగే భక్తుల సౌకర్యార్థం దేవస్థానము నందు పలు అభివృద్ధి పనులను చేయవలసినదిగా ఆదేశించియున్నారు. ఈ కార్యక్రమములో దేవస్థాన ఉప కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి %జీ%. ఏకాంబరం గారు, చౌడేపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు శ్రీ గువ్వల రమేష్ రెడ్డి గారు, దేవస్థాన అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్కూల్ బస్సులు కండిషన్ సరిగా ఉంటేనే నడపాలి



శ్రీకాళహస్తి, జూన్ 16,మనం న్యూస్. పాఠశాల ల బస్సులు కండిషన్ లో ఉంచుకోవాలని మోటార్ వాహన తనిఖీ అధికారి దామోదర్ నాయుడు సూచించారు. సోమవారం శ్రీకాళహస్తి ఆర్ టీ ఓ కార్యాలయంలో శ్రీకాళహస్తి పట్టణంలోని పాఠశాలల, కళాశాలల కరస్పాండెంట్స్, ప్రిన్సిపల్ లతోఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కొత్త విద్యా సంవత్సరంలో పాఠశాల బస్సులు మంచి కండిషన్లో ఉంచుకోవాలని తెలిపారు. శ్రీకాళహస్తి పరిధిలో ఉన్న మొత్తం 90 బస్సులలో ఇప్పటివరకు 70 బస్సులు మాత్రమే ఫిట్నెస్ పొందాయని మిగిలిన 20 బస్సులు ఇంకా ఫిట్నెస్ తనిఖీ చేయించవలసిన అవసరం ఉందన్నారు. స్కూల్ బస్సులు నడిపే డ్రైవర్లకు కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని అలాగే ఆ వాహనం నడపడంలో కనీసం ఐదు సంవత్సరముల అనుభవం ఉండాలన్నారు. వారి వయస్సు 60 సంవత్సరాలకి పైబడరాదని తెలియజేశారు. స్కూల్ యాజమాన్యాలు ఎప్పటికప్పుడు వాహనాల కండిషన్ తనిఖీ చేయాలని తెలియజేశారు.

ప్రతి బస్సు నందు డ్రైవర్ తో పాటు ఒక అటెండర్ కచ్చితంగా ఉండాలని, ఈ అటెండర్ విద్యార్థులను బస్సు ఎక్కించినప్పుడు, దిగినప్పుడు సహాయ పడాలన్నారు. పాఠశాల బస్సులకు సంబంధించిన నియమ నిబంధనలు తెలుపుతూ అందుకు సంబంధించిన ప్రభుత్వ ఆదేశాల కాపీలను అందరికీ అందజేశారు. సమావేశంలో ఆక్స్ఫర్డ్ స్కూలు కరస్పాండెంట్ మధుసూదన్ రెడ్డి, శ్రీకాళహస్తి, ఏర్పేడు పాఠశాలల కరస్పాండెంట్స్ పాల్గొన్నారు.

# మహిళలు మామోగ్రామ్ చేయించుకోవాలి

**చెన్నూరు వైద్యాధికారి డాక్టర్ ఎం.జ్యోతి**

**స్విమ్స్ ఆధ్వర్యంలో కొండగుంట, వెందోడు గ్రామాల్లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్**




టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో జరుగుతున్న పింక్ బస్ క్యాంపుల్లో 35 ఏళ్లు దాటిన మహిళలందరూ మామోగ్రామ్ చేయించుకోవాలని వైద్యాధికారి డాక్టర్ ఎం.జ్యోతి కోరారు. సోమవారం చెన్నూరు పీహెచ్సీ పరిధిలోని కొండగుంట, వెందోడు గ్రామాల్లో పింక్ బస్ ద్వారా ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించినట్టు వివరించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు.

పింక్ బస్సుల క్యాంపులు జరిగే ప్రదేశాలు...

జూన్ 17న మేకనూరు, విందూరు.. జూన్ 19న మిట్ట ఆత్మకూరు.స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాల్లో వైద్యాధికారులు డాక్టర్ సల్మా, డాక్టర్ ఎ.లీలాకృష్ణ, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ హరిత, డాక్టర్ చైతన్యభాను, స్థానిక నాయకులు సిహెచ్. రవికుమార్ రెడ్డి, బి.భాస్కర్, సూపర్వైజర్ మస్తానయ్య, సిహెచ్ వోలు మంజుల, విష్ణువర్ధన్, ఏఎన్ఎం డి.రత్నకుమారి, స్థానిక వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.దయచేసి పత్రికలవారు ప్రచురించ ప్రార్థన.

## కరెంటు పోల్లు విరగగొట్టిన వారిపై చర్యలు తీసుకోండి

**ఏపీ ఎస్పీ డీసీఎల్ ఏఈ హేమచంద్ర**



బంగారుపాళ్యం జూన్ 16. మనం న్యూస్: చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం కల్లూరుపల్లి గ్రామానికి చెందిన నిర్మల భర్త హరి మోహన్ రెడ్డి అనువారు మామిడి తోటలో ఇల్లు నిర్మించుకొని ఉన్నారు. ఇల్లు కరెంటు కోసం ఏఈ కి మీటర్ కోసం అప్లై చేసుకున్నారు. వారు 14 వ తారీకున వారికి మీటర్ వేయడానికి కరెంటు పోల్లు నాటినారు. ఆదివారం వెళ్లి చూడగా రెండు కరెంటు పోల్లు విరగగొట్టి కింద పడేయడం జరిగినది. వీటికి కారణం జయచంద్రారెడ్డి మాలతి మధుసూదన్ రెడ్డి మంజుల కిషోర్ రేణుక లక్ష్మీపతి రెడ్డి వీరు అందరూ కలిసి ఆస్తులు గొడవ గురించి ఏఈ ని వారి సిబ్బందిని వారు డ్యూటీ ఆటంకము కలిగించి ప్రభుత్వ ఆస్తిని డ్యామేజ్ చేసినందుకు వారి మీద కేసు నమోదు చేసినట్లు ఎస్సై టీ. ప్రసాద్ తెలిపారు.

## జిల్లా ఎస్పీ శ్రీ.వి. విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారి ఆదేశాలతో జిల్లాలో వాహనాల తనిఖీలు..



ఈరోజు అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. జిల్లాలో ప్రజల భద్రత, రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ప్రతి రోజు సాయంత్రం జిల్లా అంతటా విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీలు, ఫుట్ పెట్రోలింగ్ లు చేపట్టారు. రోడ్లపై ఆకతాయిలు మహిళల పట్ల ఎవరైనా యూవిటీజింగ్ , చేసేవారిపై ప్రత్యేక దృష్టిసారించారు .ప్రధానంగా రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన చేశారు. హెల్మెట్ / సీట్ బెల్టు ధరించాలని, డ్రంకెన్ డ్రైవింగ్ లకు దూరంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు సేఫ్టీ ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీసులు జాగ్రత్తలు సూచనలు చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై పోలీసులు చర్యలు చేపట్టారు.

## 18న ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో జాబ్ మేళా



శాంతిపురం మండలం జూన్ 16 మనం న్యూస్ :శాంతిపురం ప్రభుత్వ ఐటిఐ కళాశాల నందు కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కళాశాల ప్రిన్సిపాల్ ఐ.శేషారెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 18 వ తేది బుధవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.ఈ జాబ్ మేళాలో ఏ బిజీ హిండాల్కో కుప్పం,అమరరాజ బ్యాటరీస్ లిమిటెడ్,డైనమిక్ డైరీస్, కుప్పం,ఆంపినల్ బెంగళూరు, షాహి ఎక్స్పోర్ట్స్ కుప్పం, అజిష్టా కుప్పం, బ్రేక్స్ ఇండియా శ్రీ సిటీ, టై కాస్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ సిటీ, టీవీఎస్ సుందరం పాస్టర్ నర్స్, శ్రీ సిటీ,హావెల్స్ శ్రీ సిటీ, గ్రీన్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ నాయుడుపేట ప్రముఖ పరిశ్రమలు మరియు కంపెనీలు పాల్గొననున్నట్లు తెలిపారు.ఐటిఐ పాసైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకోవాలని కోరారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు తమ బయోడేటా, విద్యార్హతల పత్రాలు ఒరిజినల్ మరియు జిరాక్స్ కాపీలు తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు.

## కాపునాడు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



శ్రీకాళహస్తి జూన్ 16, మనం న్యూస్, పట్టణంలోని మంగళవారం జనసేన నాయకులు కొట్టే సాయి తన తండ్రి కొట్టే మనీ (గౌరీ శంకర్ జనరల్ స్టోర్ అధినేత) వర్ధంతిని పురస్కరించుకుని కాపునాడు ఆధ్వర్యంలో కొత్తపేట బస్టాండ్ కూడలి నందు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రముఖులు, కాపు నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు విచ్చేసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు.

## సత్యవేడు ఉపఖజానా అధికారిగా ఈశ్వరయ్య బాధ్యతలు స్వీకరణ.



సత్యవేడు, జూన్ 16,మనం న్యూస్. సత్యవేడు ఉపఖజానా అధికారిగా (ఎస్టిఓ) కే. ఈశ్వరయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు.తొట్టంబేడు ఎస్టిఓగా పనిచేస్తున్న ఈశ్వరయ్య సాధారణ బదిలీలో భాగంగా సత్యవేడుకు వచ్చారు.ఇక్కడ పనిచేస్తున్న ఎస్టిఓ బదిలీపై కుప్పం వెళ్లడం జరిగింది.దీంతో ఉపఖజానా అధికారిగా నూతనంగా నియమితులైన ఈశ్వరయ్య బాధ్యతలు చేపట్టడం జరిగింది.ఈ నేపథంలో స్థానిక ఇన్చార్జ్ ఎంపీడీవో త్రివిక్రమరావు,జూనియర్ అసిస్టెంట్ నందకుమార్,శ్రీనివాసులు తదితరులు ఉప ఖజానాధికారి ఈశ్వరయ్యను కలిసి ఆయనకు సాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

## తిరుపతి జిల్లా నందు పలు సమస్యలపై జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం

**తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు**




శ్రీకాళహస్తి జూన్ 16, మనం న్యూస్, తిరుపతి జిల్లా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు ఆధ్వర్యంలో ఈ దినం కలెక్టర్ ఆఫీస్ నందు జరిగిన గ్రీవెన్స్ డే సందర్భంగా తిరుపతి జిల్లాలోని పలు సమస్యలపై వినతి పత్రాన్ని జాయింట్ కలెక్టర్ కు అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శబరి రాజన్ రెడ్డి, ఓ బి సి జిల్లా అధ్యక్షులు భాస్కర్ యాదవ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు తడ బాబు, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, నిత్యానంద, పులి వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## బాధ్యతలు స్వీకరిస్తున్న డాక్టర్ విజయకుమార్ అతనికి సన్మానిస్తున్న రైతులు



పూతలపట్టు పశుసంవర్ధక శాఖ ఏడిగా డాక్టర్ విజయకుమార్:పూతలపట్టు (మనం న్యూస్):పూతలపట్టు పశుసంవర్ధక శాఖ ఏడిగా డాక్టర్ విజయకుమార్ బాధ్యతలు చేపట్టారు ఈయన అనంతపురం జిల్లా గుత్తిలో పశువైద్యాధికారిగా పనిచేస్తూ ప్రమోషన్ పై పూతలపట్టు ఏడిగా నియమితులయ్యారు ఇక్కడ పనిచేసిన జెడి గీతారెడ్డి కర్నూలు జిల్లా ఆదోనికి బదిలీ అయ్యారు

## భూమికపల్లి చెన్నకేశవ స్వామి జాతరలో పాల్గొన్న నిస్సార్ అహమ్మద్...

మదనపల్లె, జూన్ 16,మనం న్యూస్: పోతబోలు పంచాయతీ భూమికపల్లి ప్రజల



ఆరాధ్య దైవం చెన్నకేశవ స్వామి జాతరలో మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ, గ్రామస్థులు సర్పంచ్ ఈశ్వరయ్య ఆద్వర్యంలో నిస్సార్ అహమ్మద్ కు ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక పూజలు చేసి తీర్ధప్రసాదాలు స్వీకరించారు. సర్పంచ్ ఈశ్వరయ్య భాస్కర్, లక్ష్మన్న, రెడెప్ప, కేశవ, జొన్న రాజన్న, రత్నమయ్య, సుధాకర, కృష్ణప్ప, మల్లికార్జున, కొత్తపల్లె, నర్సింహులు వైసిపి నాయకులు హాజరైనారు.